# పరివర్తన



గ్రాడ్యుయేట్లైన మీనా, గిరి ప్రేమించుకున్నారు. చాలా ప్రేమ కథల్లో లానే కులం, అంతస్తు తల్లిదండ్రుల రూపంలో వాళ్ళ పెళ్ళికి ఆటంకాల య్యాయి. వాళ్ళని ఒప్పించడానికి మీనా, గిరి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాక, ఇద్దరూ ఒక నిర్ణయానికొచ్చారు. కన్న వాళ్ళ కలల్ని కల్లలుచేసి, కుటుంబ గౌరవాన్ని గాలికొదిలేసి అన్నిటికంటే తమ ప్రేమే గొప్పదని భావించి, స్వేచ్ఛా ప్రపం చంలోకి వెళ్ళిపోతున్నామనుకుంటూ రహ స్యంగా ఊరి నుండి లేచిపోయారు.

గిరి, మీనా భార్యాభర్తలుగా చెప్పుకొని పాల కొల్లులో ఇల్లు అద్దెకి తీసుకున్నారు. పాలకొల్లు వచ్చిన వెంటనే గుళ్ళో పెళ్ళి చేసుకుందామని అడిగింది మీనా. "మీనా! పెళ్ళనేది జీవితంలో ఒకేసారి జరిగి, జన్మంతటికీ తరిగిపోని మధురా నుభూతినిచ్చే శుభకార్యం. అలాంటి శుభకార్యాన్ని ఇలా రహస్యంగా, నిరాడంబరంగా జరుపుకుంటే ఏం బావుంటుంది చెప్పు. పది రోజుల్లో నాకు ఏదొక ఉద్యోగం రాకపోదు. మన కాళ్ళపై మనం నిలబడితే, మనల్ని కాదన్న పెద్దవాళ్ళే ముందుండి మన పెళ్ళి ఘనంగా జరిపిస్తారు" గిరి మాటలు మీనాకి నచ్చాయి. అతని తలపులతోనే కాదు, తనువుతో కూడా ఏకీభవించింది. ఇరవై రోజులు ఆనందంగా గడిచిపోయాయి. కాని ఏ ఒక్క రికీ ఉద్యోగం దొరకలేదు. తెచ్చుకున్న కొద్దిపాటి డబ్బు కరిగిపోయింది. ఏ తల్లిదండ్రులకి కడు పుకోత మిగిల్చి వచ్చేసిందో, ఆ తల్లిదండ్రులు చేయించిన నగలనే కడుపు మంట చల్లార్చడా నికి ఉపయోగించక తప్పలేదు మీనాకి. మరో పది రోజులకి ప్రైవేట్ కంపెనీలో క్లర్క్‌గా చేరాడు గిరి. చేరింది మొదలు ఏ అర్ధరాత్రో బాగా తాగి ఇంటికి రావడం మొదలెట్టాడు. నెల రోజుల్లో మోజు తీరిపోయిన మీనా అతని కంటికి శనిలా కనిపిస్తోంది. ఓ రోజు స్టెనో ఇంటర్వ్యూ కెళ్ళిన మీనా ఇంటికొచ్చేసరికి గిరి, అతని ఆఫీ స్‌లో పని చేసే లిల్లీని కౌగిలించుకున్న దృశ్యం చూసి మీనా హృదయం భగ్గుమంది. గిరిని నిలదీసింది. "ముక్కూ, మొహం తెలీని నేను ప్రేమించానని చెప్పగానే నగలతో సహా నాతో లేచి వచ్చావు. రేపు నాకంటే అందగాడు, డబ్బున్న వాడు రమ్మంటే వాడితో లేచిపోవని గ్యారంటీ ఏమిటి? నాకు ఉద్యోగం వుంది. నీలాంటి దరిద్రగొట్టుని చేసుకునే ఖర్మ నాకు లేదు. చేత నైతే మీ వాళ్ళ నడిగి లక్ష రూపాయిలు కట్నం తీసుకురా. చేతకాకపోతే నాలుగు రోజులు నా సరదాలు తీర్చినందుకు పనిమనిషిగా పడి వుండు. అధికారం చెలాయించడానికి నువ్వు నేను తాళికట్టిన పెళ్ళానివా? నా ఇష్టం వచ్చిన వాళ్ళతో తిరుగుతాను, పెళ్ళిచేసుకుంటాను" గిరి తన నిజస్వరూపం బయట పెట్టాడు.ఇంత జరు గుతున్నా తనకేం పట్టనట్టు లిల్లీ, గిరి ఎదపై వాలిపోయి గారం చేయస్తుంటే కట్టుబట్టలతో ఆ నరకంలోంచి బయటికొచ్చేసింది మీనా.

అలా బయటికి వచ్చేసిన మీనాలో ఎన్నో ఆలో చనలు. ఇప్పుడు తనేం చెయ్యాలి? ఇంటికెళ్ళి కన్నవాళ్ళకి మొహం చూపించగలదా? చూపిం చినా ఆదరించకపోగా ఇంటిల్లిపాదీ ఆత్మహత్య చేసుకుంటారు.

ఒక వయవంచకుడి మోసానికి తన నిండు జీవితం, చదువు బలికాకూడదు. బ్రతకాలి. సమాజం వేలెత్తి చూపని విధంగా బ్రతకాలి. సిగ్గుచచ్చిన గిరి, గిరిలాంటి వాళ్ళలో సిగ్గు పుట్టి సిగ్గుతో చచ్చేలా బ్రతకాలి.

ఆత్మ విశ్వాసంతో మీనాలో ఒక నిర్ణయం జరిగాక ఆమె మనసు తుఫాను తరువాతి ప్రశాంతతని సంతరించుకుంది.

చివరిగా చేతులకి మిగిలిన రెండు బంగారు గాజులతో మార్వాడీ షాపుకెళ్ళింది మీనా. డబ్బు తీసుకుంటూ మరోసారి మనసులోనే అమ్మా నాన్నలకి కృతజ్ఞతలు చెప్పుకుంది. ఫ్రెండ్స్ కూడా లేని పాలకొల్లులో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో చేరింది మీనా. వారం రోజులు ప్రయత్నించాక బట్టల షాపులో సేల్స్‌గర్ల్‌గా చేరింది. ఏకాగ్రతతో, పట్టుదలతో పని చెయ్యటం వల్ల రెండేళ్ళల్లో మీనా– సేల్స్‌గర్ల్ నుండి బట్టల ఫ్యాక్టరీలో సేల్స్ మేనేజర్‌గా, జనరల్ మేనేజర్‌గా అంచెలంచెలుగా. ఎదిగిపోయింది. మంచి జీతం, ఖరీదైన ఇల్లు, అందమైన కారు ఆమె సొంతమయ్యాయి.

ఆ రోజు టైపిస్ట్ కోసం ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి.మూడో కెండిడేట్ ప్రవేశిస్తుంటే, ఇంటర్వ్యూ కొచ్చిన వాళ్ళలో ఎవరో బయట స్పృహ తప్పి పడిపోయారని ఇంటర్‌కమ్‌లో మెసేజ్ వచ్చింది మీనాకి. వెంటనే బయటికొచ్చిన మీనా బల్లపై పడున్న వ్యక్తిని .చూడగానే షాకయింది. అతనెవరో కాదు – గిరి. పెరిగిన గెడ్డం, తరిగిన కండలు, కళ్ళుగా భ్రమింప జేస్తున్న రెండు గుంటలు, చెప్పల్లేని కాళ్ళు, మాసిపోయిన బట్టలు – ఆ రోజు లిల్లీ సంగమంతో విర్రవీగిన శరీరం ఇప్పుడు జీవచ్ఛవంలా పడుంది. అతన్ని పరిక్షించిన ఫ్యాక్టరీ డాక్టర్, నాలుగు రోజులుగా ఆహారంలేక శోషవచ్చి పడిపోయినట్టు చెప్పారు. ఇంజెక్షన్ ఇచ్చిన అరగంటకి కళ్ళు తెరిచాడు గిరి. ఎదురుగా వున్న మీనాని చూడగానే ఎడారి బావు ల్లాంటి అతని కళ్ళు ధారాళంగా వర్షించాయి. తిండిలేక శోష వచ్చిందని డాక్టర్ చెప్పగానే మీనా

(58వ పేజీ తరువాయి)

జ: అప్పటికి ఇప్పటికి చిత్రసీమలో ఆకాశానికి, పాతాళానికి వున్నంత వ్యత్యాసం వచ్చింది. ఆ రోజుల్లో వృత్తిపట్ల శ్రద్ధ, గౌరవం, దర్శక నిర్మాతల పట్ల భక్తి, గౌరవంతోపాటు క్రమశిక్షణ వుండేది. టైమ్‌ని చాలా కఠినంగా మెయిన్‌టైన్ చేసేవారు. అందుకే ఆ రోజుల్లో నటీమణులు, నటులు 30 సంవత్సరాలకు తక్కువ కాకుండా రంగంలో నిలద్రొక్కుకోగలిగేవారు. సహజ నటనకు ఆ కాలం పెట్టింది పేరు. మంచి అందం, మంచి నడవడిక, శ్రావ్యమైన గొంతు చాలా అవసరం. కాలం పూర్తిగా మారిపోయింది. అంతా స్పీడ్, అందం వుంటే చాలు, కృత్రిమ నటన, ఎరువు గొంతు. అశ్లీలత పెచ్చుపెరిగిపోయింది. పోటీలు, రాజకీయాలు ఎక్కువైపోయాయి. అందుకే ఏ నటి నాలుగైదు సంవత్సరాలు మించి వుండలేకపోతోంది. ఇంతకన్నా ఏం చెప్పను.

ప్ర: బ్యూటీషియన్‌గా ఎలా రాణించగలిగారు? ఈ వృత్తిపట్ల మక్కువ ఎందుకు పెరిగింది?

జ: ఆరు సంవత్సరాల క్రితం మావారు శ్రీ శివకుమార్‌కు యాక్సిడెంట్ జరగడంతో ఒక సంవత్సరం పాటు అన్ని కాల్‌షీట్లు కేన్సిల్ చేసుకున్నాను. అప్పుడు నేను ఇంట్లో వుంటూనే బ్యూటీపార్లర్ తెరిచాను. అంతకు ముందే నేను బాంబే, లండన్‌లలో బ్యూటీ కోర్సుల్లో శిక్షణ పొందాను. ఇంట్లో తోచక పెట్టిన బ్యూటీ పార్లర్ దినదినాభివృద్ధి చెందడంతో మరో రెండు బ్యూటీ పార్లర్లు కూడా తెరిచాను. నా మూడు బ్యూటీపార్లర్లు విపరీతమైన బిజీ అవడంతో సినిమా ఛాన్సులు



మెహందీలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉమా శివకుమార్

వస్తున్నా వదులుకోవాల్సి వచ్చింది. ఇప్పటికీ సినిమాల్లో నటించమని నిర్మాతల నుంచి, అభిమానుల నుంచి వత్తిడి వస్తూనే వుంది.

ప్ర: మీ బ్యూటీ పార్లర్‌లో ప్రత్యేకత ఏమిటి?

జ: ఏ-టు-జడ్. కురూపులన్న భావన వున్న వాళ్ళు, నిజంగా కురూపులుగా వున్నవాళ్ళు వారి ముఖాల్ని నా చేతుల్లో నిర్భయంగా పెట్టేస్తే చాలు. వారి ముఖాల్ని వారే గుర్తుపట్టలేనంత సొగసుగా, అందంగా మార్చగలనని గర్వంగా చెప్పగలను (నాకు గర్వం మాత్రం లేదండోయ్). బ్యూటీ కాలేజీ కూడా నడుపుతున్నాను. ఈ రోజులలో స్కూలు చదువులకు, కాలేజీ చదువులకు వేలకు వేలు పోస్తున్నా చివరికి ఉద్యోగంలో జేరితే 1000 రూపాయిల పైన సంపాదించడం కష్టం ( ప్రైవేటు వుద్యోగాల్లో). కాని తక్కువ ఖర్చుతో 3 నెలలలో (పెద్దగా చదువు లేకపోయినా ఫరవాలేదు) కోర్సు పూర్తిచేసి నెలకు నాలుగు వేల నుంచి ఆరు వేల రూపాయిల వరకు సంపాదించవచ్చు.

ప్ర: మీ సోషల్ సర్వీస్ గురించి చెవుతారా?

జ: 'స్నేహ' అనే మహిళా సంస్థకు ప్రెసిడెంట్‌ని. అర్థ దినంలో చాలా తక్కువ ఖర్చుతో వరకట్నం లేని పెళ్ళిళ్ళు చేయడం వరకట్న నిషేధంపై ప్రచారం చేయడం మా సంస్థ ముఖ్యోద్దేశం. సోషల్ వర్కంటె నాకు చాలా ఇష్టం. ఇండోనేషనల్, బ్లెడ్ క్యాంపులు నిర్వహిస్తుంటాను.

ప్ర: నేటి సినిమా నటీమణులకు, బ్యూటీషియన్లకు మీరిచ్చే సలహా ఏమిటి? మీ అవార్డు గురించి, విదేశీ పర్యటన గురించి చెపుతారా?

జ: ఏ వృత్తినైనా సీరియస్‌గా తీసుకోవాలి. పోటీలను తట్టుకుని తమ నటనా కౌసల్యాన్ని చూపించి నిలదొక్కుకోవాలి. నిర్మాతలను, దర్శకులను ఇబ్బంది పెట్టకూడదు. దేనికైనా సౌమ్యత, వినయం, క్రమశిక్షణ ముఖ్యం.

బ్యూటీషియన్ అన్న తరువాత ప్రతి పనిలో ఒకరిపై ఆధారపడకుండా అన్ని మెళుకువలని తెలుసుకుని వుండాలి. లేకపోతే మోసపోతారు. కస్టమర్లను నవ్వుతూ పలకరించడం, వాళ్ళు చెప్పింది శ్రద్ధగా వినడం, వాళ్ళని నైస్ చెయ్యడంలోనే వున్నది పనితనం. పై గుణాలు నేను చాలామటుకు అలవరచుకున్నాను. నా దగ్గర పనిచేసే పిల్లలకు, నా కస్టమర్లకు నేనంటే చాలా అభిమానం. ఫిలింఫేర్ అవార్డు, కన్నడ రసికర సంఘ అవార్డు, 1988లో 'చందనదగొంబె' అనే సినిమాకి ఉత్తమ సహాయ నటిగా అవార్డు అందుకున్నాను. యూరప్ దేశాలు సందర్శించాను.

ఇంటర్వ్యూ: గుంపర్తి జగధీశ్వరి

---

మనసు కదిలిపోయింది. అతని కన్నీటికి కరిగిపోయింది. క్షణంలో ఆమెలోని సహజ సిద్ధమైన స్త్రీ హృదయం ఇంతింతై ప్రేమమయిగా, కరుణామయిగా, ప్రేమకి పరాకాష్టగా మారింది. ఫలితం - కొద్ది నిమిషాల్లోనే గిరి ఎ.సి. రూమ్‌లో, ఖరీదైన మెత్తని-తెల్లని ఫోమ్‌బెడ్‌పైన వున్నాడు.పక్కన రకరకాల పళ్ళు - పళ్ళరసాలు. మెడిసిన్. కొద్దిసేపు వాటి వైపుచూసి, నెమ్మదిగా లేచి మీనా ముందుకొచ్చి ఆగాడు. నూతిలోంచి మాట్లాడుతున్నట్టు బలహీనంగా వినిపిస్తోంది అతని స్వరం. "మీనా! కామంతో, ధనదాహంతో కళ్ళు మూసుకుపోయిన నేను లిల్లీ మైకంలో ఆఫీస్ డబ్బు దుర్వినియోగం చేసి ఉద్యోగం పోగొట్టుకున్నాను. ఉద్యోగం పోగానే నా డబ్బు అయిపోయి రోడ్డు మీద పడ్డాను. ఆ రోజే వచ్చిపోతే నా పాపానికి కనీసపు శిక్ష అనుభవించే అవకాశం కూడా వుండదనిపించింది. కట్టుబట్టలతో వెళ్ళిపోయిన నువ్వు ఎంత నరకం అనుభవించావో, అదంతా నేనూ అనుభవించాలనుకున్నాను. పంపునీళ్ళతో ఊగిసలాడే ఈ ప్రాణం పోయేలోగా ఒక్కసారైనా నిన్ను కలుసుకుని, క్షమించమని అడిగే అర్హత లేకపోయినా కనీసం నీ ముందు నన్ను నేను దోషిగా అంగీకరించాలని ఆశ పడ్డాను. కామానికి నిలయాలైన నా కళ్ళల్లో కలుషితమైన నీటితో నీ పవిత్ర పాదాలను మలిన పరచలేను. మళ్ళీ జన్మంటూ వుంటే భర్తగా కాక కనీసం నువ్వు పుట్టిన ప్రపంచంలో సాటి మనిషిగా పుట్టే అర్హత కూడా లేని నేను నీ ఇంట్లో కుక్కగా పుట్టి విశ్వాసంతో నిన్ను రక్షించే అవకాశం ఇమ్మని దేవుణ్ణి వేడుకుంటున్నాను" నెమ్మదిగా బయటికి కదలాడు గిరి. అతన్నిచూస్తుంటే బురదలో జారిపోయిన మల్లెమొగ్గ స్వాతి ఝల్లులో శుభ్రపడి, అమృతంతో అభిషేకింపబడి, తన ముందు,తన పూజకోసమే దీనంగా ఎదురుచూస్తున్నట్టనిపించింది మీనాకి. ఆ మల్లెమొగ్గని తలలో పెట్టుకుంటే తప్పు లేదని పించి "గిరి!" వెనక్కి తిరిగిన గిరి తలని ఆర్తిగా తన గుండెలపై అదుముకుంది మీనా.

- ఎం. కన్యాకుమారి